

# దివిసీమ దివిటీలు



## కార్మికుల దినోత్సవం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అవనిగడ్డ

మే సంచిక - ౨౦౨4

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

సంపాదకీయం

కార్మిక దినోత్సవం ఏ ఒక్క దేశానికో, ఏ సంఘానికో సంబంధించినది కాదు. కార్మికులు మే నెల 1వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారు. దీనిని మే డే అని అంటారు. దీనిని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. చాలా దేశాల్లో మే డే రోజు సెలవు దినంగా ప్రకటిస్తారు. అమెరికాలో మే డే ను లాయల్టీ డే గా వ్యవహరిస్తున్నారు. 1886 లో షికాగోలోని హే మార్కెట్ లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మే డే పుట్టుకకు పునాది వేసింది.

కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కోరుతూ నినదిస్తూ 1886, మే 1న చాలా మంది కార్మికులు పోరాటం చేపట్టారు. హే మార్కెట్ లో చాలా మంది ప్రదర్శన నిర్వహించారు. ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారటంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఈ సంఘటన అనంతరం 1889 నుండి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలు, నిరసన ప్రదర్శనలు చోటుచేసుకున్నాయి. బ్రిటన్, యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. షికాగో లో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1వ తేదీని కార్మిక-దినోత్సవంగా జరుపుకోవాలని ఒప్పందం కుదిరింది. రోజులో 8 గంటలు మాత్రమే పని వేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన నినాదం. ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు వినోదం, ఎనిమిది గంటలు విశ్రాంతి కావాలి అనే నినాదంతో 1858 లో ఆస్ట్రేలియాలో ప్రదర్శించారు.

డి. భాగ్యవేణి
తెలుగు-అధ్యాపకులు

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

## సిబ్బంది

గౌరవ సంపాదకులు :- డా॥ కె. ఉమారాణి, ప్రిన్సిపాల్

ప్రధాన సంపాదకులు :- కె. భాగ్యశ్రీ, తెలుగు అధ్యాపకులు

ఉప సంపాదకులు :- కె.వి. వీరకుమార్ అర్థశాస్త్ర అధ్యాపకులు

ముఖ చిత్రాలంకరణ :- కె. జి. లలిత కామేశ్వరి అధ్యాపకులు

[illegible] :- జి. జి. దయాకర్ III బి.కాం C.A

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | అంశం పేరు | రచయిత పేరు | పుట |
|---|---|---|---|
| 1. | కార్మిక దినోత్సవం | టి. తేజశ్రీ తిరుమల II బి.కాం | 1 - 4 |
| 2. | ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం | సి.హెచ్ నాగప్రవీణ్ II బి.ఎస్సి | 5 - 6 |
| 3. | నర్సుల దినోత్సవం | ఎమ్ ప్రసన్న కుమార్ III బి.ఎస్సి [illegible] | 7 - 10 |
| 4. | రవీంద్రనాథ్ ఠాగూర్ | జి. అక్షిత II బి.కాం (G) | 11 - 14 |
| 5. | మాతృ దినోత్సవం | టి. నిఖిత II బి.కాం (G) | 15 - 18 |
| 6. | చెట్టు సంవాదం | పి. సాయి కృష్ణ II బి.కాం (G) | 19 - 20 |
| 7. | శ్రమ | సి.హెచ్ కీర్తి II బి.కాం (G) | 21 - 26 |
| 8. | మొసలి ఏడ్పు | సి.హెచ్ దుర్గశ్రీ II బి.కాం (G) | 27 - 28 |
| 9. | అరుదైన అవకాశం | టి. శ్రీ నిధి II బి.కాం CA | 29 - 32 |
| 10. | దేవుడు మనకిచ్చిన రూపం గొప్పది | సి.హెచ్ సౌమ్య II బి.కాం CA | 33 - 35 |


Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

కార్మిక దినోత్సవం:

కార్మిక దినోత్సవం అనేది కార్మికుల విజయాల వేడుకల వార్షిక దినోత్సవం. ఇది కార్మిక సంఘం ఉద్యమంలో దాని మూలాలను కలిగి ఉంది, ప్రత్యేకంగా ఎనిమిది గంటల పగటిపూట ఉద్యమం, ఇది పని కోసం ఎనిమిది గంటలు, వినోదం కోసం ఎనిమిది గంటలు మరియు విశ్రాంతి కోసం ఎనిమిది గంటలు సూచిస్తుంది.

మే 1.... అంటే 'మేడే' దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని 'లాయల్టీ డే' గా వ్యవహరిస్తున్నారు.

చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్ లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు.

కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే 1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరువాత షికాగోలోని హే మార్కెట్ లో చాలా మంది ప్రదర్శన నిర్వహించారు. కాని ఈ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు.

ఈ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి.

1890, మే 1న బ్రిటన్ లోని హైడ్ పార్క్ లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఈ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్.

ఆ పైన అనేక యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. క్రమంగా షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

వారికి సత్వరగా మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పంద కూడా కుదిరింది.

ఆపై ప్రపంచవ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది. అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలు, నిరసన ప్రదర్శనలూ చేపట్టడం పెరిగిపోయింది.

1900 నుంచి 1920 వరకూ యూరప్ లో ప్రభుత్వ ధనిక స్వామ్య ధోరణిని ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే 1న నిరసన ప్రదర్శనలు జరిగేవి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మే డే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు.

తరువాతి దశకాల్లో 1న నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు. హిట్లర్ పాలనలో ఆ రోజుని జాతీయ కార్మికుల దినోత్స గానూ జరుపుకునేవారు. ఇటలీలో ముస్సోలిని, స్పెయిన్‌లో జనరల్ ఫ్రాం మేడేపైన అనేక ఆంక్షలు విధించారు.

రెండో ప్రపంచ యుద్ధం తరువాత యూరోపియన్ దేశాల్లో మే 1ని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి రావడం మొదలయ్యాయి. అటు సంక్షేమ పథకాలు అమలుతో పాటు నిరసన కార్యక్రమాలకూ మే 1 వేదికగా మారింది. వేర్వేరు దేశాల్లో పెట్టుబడి వ్యవస్థపై నిరసన ప్రదర్శనలు కూడా ఆ రోజునే మొదలయ్యాయి. అనేక ఇతర కార్మిక ఉద్యమాలు మే డే నాడే ప్రాణం పోసుకున్నా

భారత్ లోని కొన్ని రాష్ట్రాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ట్రేడ్ యూనియన్లు. ఇదే రోజున ధర్నాలతో పాటు ర్యాలీలు, ఇతర ప్రదర్శనలనూ చేపబడతాయి. కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలూ మెరుగవ్వాలన్నది లేబర్ యూని ప్రధాన డిమాండ్‌గా మారింది..

1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్ కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.

ఇక .. భారత్ లో మొదటిసారిగా 1923 మే 1 వ తేదీన కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. మన దేశంలో ఇతర దేశాలకంటే ముందే కలకత్తాలో కార్మికులు పని గంటల కోసం ~~హౌ~~ హౌరా రైల్వే స్టేషన్ లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత దేశంలో మేడే ని పాటించారు. ఆ తరువాత 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప్పటి నుండి కార్మికవర్గాల్లో చైతన్యం మెరుగైంది. దీంతో మేడే పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న. ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మిక వర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు.

ప్రపంచవ్యాప్తంగా 80కిపైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి 1919లో ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ILO) ని స్థాపించారు. అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను నెలకొల్పడంలో ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులను ప్రోత్సహించడంలో ఈ ILO కీలక పాత్ర పోషిస్తోంది.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

సి.హెచ్. నాగప్రవీణ్
II బి.ఎస్సీ

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం

పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు. పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. ఆఫ్రికాలోని చాలా దేశాల్లో పత్రికాస్వేచ్ఛపై ఆంక్షలు ఉండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991, ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీ వరకు ఆఫ్రికాలోని నమీబియా దేశపు విండ్ హోక్ నగరంలో సమావేశం ఏర్పాటు చేసి పత్రికాస్వేచ్ఛకు సంబంధించిన అనేక తీర్మానాలు వచ్చాయి. ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993 డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంను జరుపుకుంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం. దానిని రక్షించడం. విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం అనేవి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం ముఖ్య లక్ష్యాలు.

కొలంబియాలోని ఒక పత్రికకు ఎడిటర్‌గా పని చేస్తున్న గిల్లెర్మో కానో అనే వ్యక్తిని 1986 డిసెంబరు 17న డ్రగ్ మాఫియా హత్య చేసింది. పత్రికా స్వేచ్ఛకు స్ఫూర్తిగా ఆయన పేరు మీద యునెస్కో 1997 నుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీన గిల్లెర్మో కానో ప్రపంచ పత్రికాస్వేచ్ఛ అవార్డులు ఇస్తోంది. ఎన్ని అవరోధాలు ఇబ్బందులు ఎదురైనా కానీ పత్రికా స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచిన జర్నలిస్టులకు ఈ అవార్డ్ 25,000 అమెరికన్ డాలర్ల నగదు బహుమతిని అందజేస్తారు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 16వ తేదీ
జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకుంటారు. 1956లో
భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సు మేరకు 1966 నవంబ
న నిర్ణయం తీసుకోవటం జరిగినది. భారత దేశంలోనే కాకుం
చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. అం
తీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అ
గుణంగా పాలకులు పత్రికాస్వేచ్ఛను కాపాడాలని, వాటి
స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్యసమితి అ
తీయ పత్రికాస్వేచ్ఛా దినంగా మే 3వ తేదీని ప్రకటించ
కూడా జరిగింది.

"పత్రికాస్వేచ్ఛకు ప్రజలే రక్ష"

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

ఎమ్. ప్రసన్న కుమారి
III బి. ఎస్సి. ఎ. [illegible]

# * నర్సుల దినోత్సవం *

మే 12న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, ప్రాధాన్యతనూ తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటారు. ప్రజల ఆరోగ్యరక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ దినోత్సవంనాడు గుర్తుచేసుకుంటారు.

ఫ్లోరెన్స్ నైటింగేల్ 1820, మే 12న ఇటలీలో జన్మించింది. 1853న లండన్ లోని ఓ స్త్రీల ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా చేరిన నైటింగేల్, 1854 లో క్రిమియా యుద్ధంలో టర్కీలో గాయపడిన సైనికులకు సేవలు చేయడానికి నర్సుల బృందాన్ని తీసుకొని వెళ్ళింది.

1859 లో 'నోట్స్ ఆన్ నర్సింగ్' అనే పుస్తకాన్ని ప్రచురించిన నైటింగేల్, ప్రపంచంలోనే మొదటి నర్సుల శిక్షణ కాలేజిని కూడా స్థాపించింది. నైటింగేల్ సేవలను గుర్తించిన 'ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్' సంస్థ 1965 నుండి నైటింగేల్ పుట్టినరోజైన మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా ప్రకటించారు.

Scanned with OKEN Scanner

ఈ రోజున, నర్సింగ్ విభాగంలో దేశవ్యాప్తంగా విశేష సేవలందించిన నర్సులకు భారతదేశ రాష్ట్రపతి నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు అందిస్తారు. 1973లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రవేశపెట్టిన ఈ అవార్డులో భాగంగా కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత, స్వచ్ఛంద సంస్థ విశిష్ట సేవలందించిన నర్సులకు ఒక పతకం ప్రశంసాపత్రము, జ్ఞాపికలతో పాటు 50 వేల రూపాయల నగదు బహుమతిని బహూకరిస్తారు.

ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయక రోగులకు అందిస్తున్న సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రశంసిస్తూ, నర్సింగ్ శ్రామిక శక్తిని అభివృద్ధి చేయడం ద్వారా, దేశాలు వారి దేశ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధికి మద్దతు వంటి మూడు ప్రభావాలు దేశాలు సాధించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్నది. ప్రస్తుత నర్సులు అంటువ్యాధులనే మహమ్మారులతో పోరాటంలో ముందువరుసలో ఉన్నారు. వారు నాణ్యత, గౌరవప్రదమైన చికిత్స, సంరక్షణను అందిస్తారు.

ప్రపంచంలోని మొత్తం ఆరోగ్య కార్యకర్తలలో సగానికి పైగా నర్సులు ఉన్నారు, అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా నర్సుల కొరత ఉంది. ఇంకా 5.9 మిలియన్ల మంది నర్సులు అవసరం ఉందని.

Scanned with OKEN Scanner

ముఖ్యంగా తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో ఈ కొరత ఎక్కువగా ఉంది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో నర్సులు పోషించే కీలక పాత్ర, అందించిన సేవలు ప్రపంచ ప్రజలందరికి తెలుసు. నర్సులు, ఇతర ఆరోగ్య కార్యకర్తలు లేకుండా, లక్ష్యాలను లేదా సార్వత్రిక ఆరోగ్యాలను ప్రపంచ దేశాలు సాధించలేవు. అందుకు అనుగుణంగా అన్ని దేశాలలో నర్సులు, ఆరోగ్య కార్యకర్తలందరికీ వృత్తిపరమైన భద్రత. ఆరోగ్యం ముఖ్యంగా, వ్యక్తిగత రక్షణ పరికరాలకు అంతరాయం లేకుండా వారు సురక్షితంగా సంరక్షణ ఉంటేనే వారు రోగులకు సేవలను అందించగలరు. దీనితో అంటువ్యాధులను తగ్గించవచ్చు.

నర్సులు, ఆరోగ్య సంరక్షణ కార్మికులందరికీ మానసిక ఆరోగ్య మద్దతు, సకాలంలో వేతనం, అనారోగ్య సెలవులు, బీమా వంటివి ఇవ్వడం. అన్ని ఆరోగ్య అవసరాలకు ప్రతిస్పందించడానికి అవసరమైన తాజా జ్ఞానం ఇవ్వడం అన్ని దేశాలు చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ అన్ని దేశాలకు విజ్ఞప్తి చేసింది.

Scanned with OKEN Scanner

# రవీంద్రనాథ్ ఠాగూర్

జి. అక్షిత
IX ఇ.కాం (జి)

భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి. రవీంద్రనాథ్ ఠాగూర్ మే 7, 1861న కలకత్తాలో జన్మించారు. ఇతని తల్లి దండ్రులు దేవేంద్రనాథ్ ఠాగూర్ మరియు శారద దేవి. బాల్యంలోనే అనేక పద్యాలు, రచనలు రచించారు. భారతదేశానికి మొట్టమొదటి నోబెల్ బహుమతి అందించిన వ్యక్తి, విశ్వకవి, గురుదేవుడు అని ప్రఖ్యాతి గాంచిన వ్యక్తి ఠాగూర్. "జనగణమన" అనే జాతీయ గీతాన్ని రచించిన మహాకవి. సంపన్న కుటుంబంలో జన్మించినందు వలన ప్రత్యేకంగా విద్యాభ్యాసం చేసారు. ప్రకృతిని దర్శిస్తూ తన్మయులయ్యేవాడు. కథలు అంటే ఎంతో ఇష్టం. నిరంతరం చదువుతూ పరిశీలనతో, ఆలోచనలతో పెరిగిన రవీంద్రుడు నిరాడంబరుడు. తాను రచించిన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతి పొందిన మొట్టమొదటి ఆసియాఖండం వారు.

14వ సంతానమైన రవీంద్రనాథ్ ఠాగూర్ ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవాడు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి ప్రకృతి సౌందర్యాన్ని చూసి ఆనందించేవాడు ప్రపంచం ఒక రహస్యమని ఆ రహస్యాన్ని తెలుసుకోవాలని కుతూహల పడేవాడు. ఠాగూర్ రెండవ సోదరుడు సత్యేంద్రనాథ్ ఠాగూర్ మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ లో నియమితుడైన మొదటి భారతీయుడు క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి లెక్కలు చేసి చరిత్ర, భూగోళ పాఠాలను నేర్చుకున్నాడు. సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీష్ అభ్యసించేవాడు.

భౌతిక శాస్త్ర ప్రయోగాలు, సంగీతం వాయించే
కునే వాడు. బాల్యంలోనే ఆంగ్ల నవలలను స్వయంగా చదివే
కొంతకాలం, షేక్స్పియర్ రచనలు చదివాడు. భాష, సా-
హిత్య సంగీత కళాత్మక భాషా పట్ల అభిమానం సంపాదించు-
రవీంద్రుడు ఇంగ్లాండులో ఒక పబ్లిక్ స్కూలులో చేరి
మూడు సంవత్సరాలు విని ఆంగ్ల సాహిత్యంపై అభిరుచి పెంచు-
సంగీత కచేరీలకు వెళ్ళి ఆంగ్ల సంస్కృతి సంప్రదాయా-
లను తెలుసుకున్నాడు. తన అనుభవాలను భారతి పత్రిక
ఇంగ్లండులో ఉండగానే భగ్న హృదయం అనే కావ్యాన్ని
ఇంగ్లండులో 18 మాసాలు వుండి విద్యను సంపాదిం-
స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఆ తర్వాత 1883 డిసెంబర్
మృణాళినీ దేవిని వివాహమాడాడు.

రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు
విమర్శలు ప్రచురించాడు. ఆయన రచించిన సంధ్యాగీ-
కావ్యాన్ని కవులందరూ మెచ్చుకునేవారు. వందేమా-
తరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీం-
ప్రశంసించాడు. రవీంద్రుడు రచించిన భక్తిగీతాల
తండ్రి వాటి ప్రచురణకు డబ్బు ఇచ్చేవాడు.
నిర్ఝరేర స్వప్నభంగ, సంగీత ప్రభాత అనే కావ్యాలను
రవీంద్రుని రచనలలో గీతాంజలి చాలా గొప్పది. ర-
వీంద్రుడు తాను బెంగాలీ భాషలో రచించిన భక్తిగీతా-
లలో కొన్నింటిని ఆంగ్లంలోకి అనువదించి గీతాంజలి అని
పెట్టాడు. అది అనేక ప్రపంచ భాషలలోనికి అను-
వదించబడింది. ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచన.
కృంగదీసే నిరాశ, నిస్పృహలను సకల సృష్టిని ప్రేమ-
చగల ప్రేమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహోత్తరమైన

రవీంద్రుడు కేవలం రచయితగానే ఉండిపోక బాలల హృదయాలను వికసింపచేయటానికై ప్రాచీన ఋషుల గురుకులాల తరహాలోనే శాంతి నికేతనగా ప్రసిద్ధి గాంచిన విశ్వ భారతి విశ్వ విద్యాలయాన్ని స్థాపించాడు. 5 గురు విద్యార్థులతో మొదలై క్రమంగా విస్తరించింది. ఆరోగ్యం కాపాడుకోవడం, పరిశుభ్రత సత్యాన్నే పలకడం, కొత్తదనం, పెద్దలను, గురువులను గౌరవించడం వారికి నేర్పేవారు. 1919 లో కళాభవనను ఆయన స్థాపించాడు ఇక్కడ విద్యార్థులు విభిన్న కళలను నేర్చుకునేవారు. గ్రామోద్ధరణయే దేశాభ్యుదయమని రవీంద్రుడు భావించాడు. అందుకై శ్రీనికేతన్ నెలకొల్పి గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేసేవాడు.

రవీంద్రుడు మొట్టమొదట వాల్మీకి ప్రతిభ అనే నాటకాన్ని రచించాడు. అమల అనే పిల్లవాణ్ణి గురించి పోస్టాఫీసు అనే నాటకాన్ని రచించాడు. రవీంద్రుడు రచించిన చిత్రాంగద నాటకం ఆయనకు మంచి పేరు తెచ్చింది. ప్రకృతి - ప్రతీక అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించాడు. అనేకమైన శ్రేష్ఠమైన నాటకాలు రచించాడు. మతాలు వేరైనా పరస్పర స్నేహంతో కలసి మెలసి ఉండాలి అనే సాంఘిక ప్రయోజనం. ఉత్తమ సందేశం మిళితమైన 'గోరా' నవల రవీంద్రునికెంతో పేరు తెచ్చింది. రవీంద్రుడు డెబ్భై ఏళ్ళ ప్రాయంలో చిత్రకళా సాధనను ప్రారంభించాడు. ఆయన వేసిన చిత్రాలు లండన్, పారిస్, న్యూయార్క్ మొదలగు నగరాలలో ప్రదర్శించబడ్డాయి. ఆయన దాదాపు రెండు వేల చిత్రాలను గీశాడు. సంగీతమంటే మిక్కిలి ప్రీతి. బెంగాలీ జానపద

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

గీతాలను బాపూజీ కీర్తనలను విని ముగ్ధులయ్యే
ప్రియమైన సన్నిహితంగా గాయకులు. భారతీయ సంగీతంలో
సంగీతం అనే ప్రత్యేక శాఖను ఏర్పాటుచేసినారు రవీంద్రుడు.

గీతాంజలి రవీంద్రునికి కవిగా ప్రపంచ ప్రఖ్యా
తెచ్చి పెట్టింది. మంత్రముల జపమాలలు విడిచి పెట్టు
లన్నింటిని బంధించి ఈ చీకటి గదిలో ఎవరిని పూజిస్తు
కళ్ళు తెరిచి చూడు. నీవు ఆరాధించే దేవుడు నీ
లేడు. ఎక్కడైతే రైతు నేలను దున్నుతున్నాడో, ఎ
శ్రామికుడు రాళ్ళు పగులకొడుతున్నాడో అక్కడ ఉ
వినమ్రులు ఉన్నారు వారితో ఎండలో, వానలో ధూ
ధూసరితమైన వస్త్రములతో ఉన్నాడు. నీ పవి
నీ పవిత్ర పీతాంబరములు విడిచిపెట్టి ఆ నేల మీదికి
అనే గీతాంజలిలోని గీతం మహాత్మ గాంధీకి ప్రీ
అభిమాన పాత్రమైంది.

రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పు
మానసికంగా కృంగి పోయి అనారోగ్యానికి గురి అయ్యా
వ్యాధితో బాధ పడుతూ చికిత్సకై కలకత్తా నగరానికి
కాని ప్రయోజనం లేక పోయింది. రచయితగా, సం
వేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మాన
గా, చిత్రకారునిగా, విద్యావేత్తగా ఠాగూర్ చి
నిలిచి పోయాడు. మాతృభూమి, మానవ సంబంధా
అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాల కలిగి
విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 1941 ఆగష్టు 7న

# * మాతృదినోత్సవం *

అమ్మ అంటే ఇష్టం ఉండని వాళ్లు ఉండరు. ప్రతి ఒక్కరికి కూడా కన్న తల్లి అంటే ఎంతో ప్రేమ ఉంటుంది. అమృతం ఎలా ఉంటుందో తెలియదు. కానీ అమ్మ ప్రేమ ముందు అది ఎంతో తక్కువ. నిజంగా బ్రహ్మ సృష్టించిన వాటిలో అమ్మను మించిన అద్భుతం ఇంకేమీ లేదు. నిజానికి బ్రహ్మను సృష్టించలేదు అమ్మ! బ్రహ్మని సృష్టించింది. అమ్మ గొప్పతనం వర్ణించలేము. అందుకే అమ్మకి ఒకరోజు అంకితం చేశారు. అసలు ఈ మదర్స్ డే వెనుక కథ ఏంటి?

అమ్మ ప్రేమను వివరించలేము. త్యాగానికి చిరునామా అమ్మ. కనిపించే దైవం అమ్మ. అంతులేని ప్రేమానురాగాలకు ఆప్యాయతలకు తల్లి ఎవరికైనా ప్రత్యక్ష దైవం అని చెప్పొచ్చు. నవమాసాలు మోసి కష్టపడి అమ్మ జన్మనివ్వడం ఒక ఎత్తయితే... రెక్కలు ముక్కలు చేసుకుని సరైన దారిలో పెట్టి ఎంతో కష్టపడేది అమ్మ. ఇలా మేము ఈ స్థాయిలో ఉండడానికి కారకురాలైన అమ్మని ఎంతో ప్రేమగా చూసుకున్నా తక్కువే అవుతుంది.

ప్రతి ఒక్కరు కూడా కన్న తల్లిని గౌరవించాలి. ప్రతి రోజూ అమ్మని ప్రేమించాలి. అమ్మ చేసిన త్యాగాన్ని గుర్తించాలి.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

ప్రపంచంలోనే అతి పేద వాడు ధనం లేని వాడు కాదు ప్రేమ లేని వాడే ప్రపంచంలో అతి పేద వాడు. ఇక మదర్స్ డే గురించి చూస్తే... ప్రతి సంవత్సరం మే రెండవ ఆదివారం నాడు ప్రపంచ మాతృ దినోత్సవాన్ని జరుపుకుంటూ వస్తున్నాము. నిజానికి మదర్స్ డే వెనుక ఎంతో పెద్ద చరిత్ర ఉంది. గ్రీస్‌లో రియా అనే ఒక దేవతను మదర్ ఆఫ్ ద గాడ్స్‌గా భావించి ప్రతి ఏడాది ఒక సారి నివాళులర్పించే వారు.

17 వ శతాబ్దంలో అయితే ఇంగ్లాండ్‌లో తల్లులకు గౌరవంగా మదర్ సండే పేరిట ఉత్సవాలు జరిపేవారు. అదే 1872 అయితే జూలియ వర్డ్ హోవే అనే ఒక మహిళ అమెరికాలో తొలిసారిగా ప్రపంచ శాంతి కోసం మదర్స్ డేని జరిపించారు. మదర్స్ ఫ్రెండ్షిప్ డేని జరిపేందుకు అన్నా మేరీ జర్విస్ అనే మహిళ ఎంతో కృషి చేశారు. 1905 మే 9న ఆమె చనిపోగా ఆమె కుమార్తె మిస్ జర్విస్ మాతృ దినోత్సవం కోసం ఎంతో గానో ప్రచారం చేయడం జరిగింది.

అమెరికాలో అన్ని రాష్ట్రాలలో మాతృ దినోత్సవాన్ని 1911 నాటికి జరపడం మొదలైంది. అధికారికంగా 1914 నుంచి జరపాలని అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ నిర్ణయించారు. ఇలా అప్పటి నుంచి కూడా మే రెండో ఆదివారం నాడు మదర్స్ డేని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

Scanned with OKEN Scanner

అమ్మ ప్రేమను విలువ కట్టలేము. ఎంతో ఆప్యాయతను రోజు చూపిస్తూ ఉంటారు. చిన్న తనం నుండి వారికి ఇష్టమైనటువంటి కోరికలను పక్కన పెట్టి ఎన్నో త్యాగాలు చేస్తూ పెంచుతారు. కాని ఈ మధ్య కాలం లో తిరిగి అమ్మ తో సమయాన్ని గడపడానికి కూడా పిల్లలు ప్రయత్నించడం లేదు.

ఈ మధ్య కాలంలో చిన్నప్పటి నుండి ప్రేమగా పెంచి పెద్ద చేసిన అమ్మ ఇంటికి బరువు అయ్యిపోయింది. చాలా మంది తల్లులు పెద్ద వాళ్ళు అయిపోవడం వల్ల ఓల్డ్ ఏజ్ హోమ్స్ లో పెట్టడం ... అమ్మని చూసుకోకపోవడం లాంటివి చేస్తున్నారు. మమ్మల్ని కంటికి రెప్పలా చూసుకుని ఎంతో కష్టపడి ఎన్నో త్యాగాలు చేసిన అమ్మ మనకు బరువై పోవడం అనేది ఘోరం. ఎక్కడో కాని కన్న-తల్లిని చూసుకోవడం లేదు. ఎప్పుడూ కూడా కని పెంచిన అమ్మని మర్చిపోకూడదు. అమ్మ చేసినంతగా ఎవ్వరూ చేయరు. అమ్మ చూసినంతగా ఎవరూ చూడరు.

నిజానికి మేము అంత గొప్ప కాకపోయినా నా పిల్లవాడు గొప్ప, నా పిల్ల గొప్ప అని ఆమె చెబుతూ ఉంటుంది. మేము చేసే ప్రతి చిన్న పనిలో మురిసిపోతుంది ఆమె. అలానే మేము ఏదైనా చిన్న విజయం పొందాము అంటే అదేదో ఆమె వరల్డ్ కప్ సాధించినట్టుగా ఫీల్ అవుతుంది.

అమ్మ కష్టం లేకుండా ఏమీ జరుగని అమ్మకి అంత పెద్ద శిక్ష వేయడం సరైన పని కాదు కాబట్టి ప్రతి ఒక్కరు కంటికి రెప్పలా అమ్మను చూసుకోవాలి. చిన్నప్పుడు అమ్మ మనల్ని ఎలా చూసుకునేది అలానే పెద్దయ్యాక ఆమెని మళ్ళీ మనం చూసుకోవాలి. అయితే ఈ సంవత్సరం మదర్స్ డే రోజు మరింత స్పెషల్ గా మార్చుకోవడానికి మీ అమ్మతో సమయం గడిపి చాలా మంచి గిఫ్ట్ ను అందించండి.

అయితే ఇక్కడో విషయం చెప్పాలి. మదర్స్ డే వెనుక ఇంత కథ ఉందని చెప్పాం కానీ. అమ్మ ప్రేమకి ఒక్క రోజు సరిపోతుందా. ఆమెని ప్రతి రోజు ఆనందంగా ఉంచి అంతకన్నా మనం ఇచ్చే పెద్ద గిఫ్ట్ ఏం అవసరం లేదనే చెప్పాలి.

పి. సాయి కృష్ణ
III బి.కాం C.A

## చెడు సావాసం

అనగనగా ఒక అడవిలో తోడేలు ఉండేది. అడవిలో కుందేళ్ళను చంపి వాటిని తిని ఆకలి తీర్చుకునేది. ఒక్కొ సారి మాత్రం ఎంత వెతికిన దానికి ఆహారం దొరికేది కాదు అలాంటప్పుడు అది రాత్రి పూట అందరూ నిద్ర పోయే టప్పుడు ఆ సమయంలో అడవికి దగ్గరలో ఉన్న గ్రామానికి వెళ్ళి మేకలని చంపి అడవికి తెచ్చుకొని తింటూ ఉండేది తోడేలు చేసే పనులను అడవిలో ఉండే ఒక కోతి కుతూహలంగా గమనించింది. ఆ విషయం తెలుసుకున్న తోడేలు తాను చేస్తున్న పనుల గురించి గొప్పలు చెప్పుతూ ఉండేది. యజమానులకు తెలియకుండా మేకలను ఎలా చంపుతుందో కోతికి వివరించి చెప్పేది. ఆ మాటలు విన్న కోతి ఆరాటా తోడేలు యజమాని కళ్ళు కప్పి మేకలను ఎలా విధంగా పట్టుకుంటుందో చూడాలనిపించేది. ఒక రోజు కోతి తోడేలును నువ్వు ఆ గ్రామానికి వెళ్ళేటప్పుడు నన్ను కూడా తీసుకెళ్ళవా! నీ పని తనం చూడాలని ఉందని అడిగింది. దానికి తోడేలు ఈ రాత్రికి నిన్ను తీసుకు వెళ్తాను. సిద్ధంగా ఉండు అని చెప్పింది. తన ముచ్చట తీరబోతుందని కోతి చాలా మురిసి పోయింది ఈ లోపల యజమాని తమ మేకలు మాయమవ్వుతున్నాయి అని గమనించి ఊరి వాళ్ళను అడుగుతాడు వారు కూడా గమనించి అవును నిజమే మాయంఅవుతున్నాయని గమనించారు. ఈ సంగతి ఎంటో ఎలాగో తెలుసుకోవాలని ఆ ఊరిలోని కొందరు యువకులు మేకలకు కాపలా కాయసాగారు. ఆ విషయం తెలియని తోడేలు కోతితో కలిసి

ఆశ్రమంలో ప్రవేశించింది.

మేకలను తినడానికి వాటి ద...
తోడేలు మెల్లగా వెళ్తుండటం చూసిన శిష్యు...
తోడేలును గమనించారు. మేకలు ఎలా మొరపె...
న్నాయో వారికి అర్థమైంది. వారు వెంటనే తో...
కర్రలతో దాడి చేసారు. పక్కనే ఉన్న కోతిని...
కొట్టసాగారు. దెబ్బలు తట్టుకోలేక తోడే...
ఎందుకు కొడుతున్నారు. ఈ కోతితో మేకలను తినడా...
నేను కాదు అని కోతికి తోడేలుగా వచ్చాను అని...
మాటకు నెట్టి ప్రాణభయం పట్టింది. కోతి అసలు...
తినేది తోడేలు కదా! నేను ఎందుకు తింటాను. ...
సహాయంగా వచ్చాను నన్ను వదిలిపెట్టండి...
అయినా శిష్యులు తోడేలును కోతిని రెం...
మిమ్మలను వదిలేది లేదు అని అంటూ ఇం...
గట్టిగా కొట్టి వాటిని తరిమివేశారు.

ch. 818
II B.Sc (Cs)

# ఆమె

రోజూలాగే ఈ రోజు కూడా హడావిడిగా మెట్రో ఎక్కిన నాకు
తరచుగా కనిపించే మళ్లీ అదే వ్యక్తి కనిపించేసరికి బాలా విసు
గ్గా అనిపించి కొంచెం పక్కకు తిరిగాను. గత ఆరు నెలలుగా నేను
తరచుగా గమనిస్తున్న. ఆమె ఎప్పుడూ చూడు నిద్రపోతూనే ఉంటుం
ది. ఉదయాన్నే చేసే ప్రయాణాలలో కూడా నిద్రపోవాలా... ఈ కొంత
సేపు కూడా ఊరికే కూడు కూర్చోలేకపోతుందా... అని ఆమెను
చూస్తే నాకు విసుగ్గా అనిపిస్తూ ఉంటుంది, అది కాకుండా ఇలాగే
ఇంత నిద్రపోతుంటే వెళ్లే ఆఫీసులలో ఏం చేస్తుందో.. అసలు ఇల్లు
ఏమన్నా పని చేస్తుందో లేదో... అని ఆలోచన వస్తుంటేనే అమ్మో
ఇలాంటి వాళ్లని చూస్తే నేను కూడా చెడిపోతాను అనుకుంటూ
ఇంకొంచెం కొంచెం పక్కకు జరిగాను. నా పేరు రేవతి, నాకు సంవత్స
రం క్రితం ఉద్యోగం వచ్చింది. రోజు మెట్రో ట్రైన్ ఎక్కి నేను
ఉద్యోగానికి వెళుతున్నాను. అమీర్‌పేట్ నాతో పాటు ఆమె కూడా
రోజూ ఉదయం అదే ట్రైన్ ఎక్కుతుంది. ప్రతి రోజు ఉదయం ట్రైన్
ఎక్కిన దగ్గర్నుంచి ఇంకొక ఐదు నిమిషాల్లో స్టేషన్ వస్తుంది అనే
దాకా ఫోన్ లో అలారం పెట్టుకుని మరీ నిద్రపోతుంది. కొత్తలో
నవ్వొచ్చింది కాని చూడగా చూడగా బాలా విసుగ్గా అని
పిస్తుంది. పొద్దున్నే ఆఫీస్ వర్క్ ఎంత త్వరగా స్టార్ట్ చేయాలి, బిరబ్బా అని
అనుకుంటూ కానీ ఈవిడేంటి నిద్ర మత్తులో మొద్దు పెట్టేలా గుంది అని
పిస్తూ ఉంటుంది. ఆ ముఖం చూడటానికి మాత్రం చక్కగా చీర
కట్టుకుని ముచ్చటగా అందంగా ఉంటుంది. కానీ ఈ చేసే పని
మాత్రం నాకు అస్సలు నచ్చదు.

మరుసటి రోజు... ఈ రోజు అనుకోకుండా ఆమె నా పక్కన వచ్చి
కూర్చుంది. కూర్చున్న వెంటనే ఏదో పని ఉన్నట్టు వెంటనే బ్యాగులో
నుంచి సెల్‌ఫోన్ తీసి 20 నిమిషాలు అలారం పెట్టుకుని నిద్రపోయి
ంది. అలా ఎక్కడో తెలీదో... ఎలా నిద్రపోయిందో అనిపించింది
మళ్లీ కొంతసేపటికి అలారం మోగిన వెంటనే గబగబా అని సర్దుకుని
తన స్టేషన్లో దిగిపోయింది. మళ్లీ యథా స్థితిలో నేను ఆలోచించ
డం మొదలు పెట్టే ప్రారంభించాను. కొన్ని రోజులు గడిచాక ఆమె
ట్రైన్లో కూర్చుని ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని పాటలు వినడం మెలకు
వగా ఉండడం గమనించాను. నాకు చాలా ఆశ్చర్యంగా అనిపించింది.
కు మెల్లిగా ఆమె దగ్గరకి నడుచుకుంటూ వెళ్లి ఏమిటండీ ఈరోజు
నిద్రపోవట్లేదు అని అడిగాను. అందుకు ఆమె నవ్వుతూ మా
పిల్లలు మా అత్తగారు వాళ్లు హాలిడేస్ కదండి ఊరికి వెళ్లారు
పది రోజులు అని చెప్పింది. అంటే నాకు అర్థం కాలేదు అని
అన్నాను. అందుకు ఆమె చిరునవ్వుతో ఏంటి!! మీరు నన్ను
రోజూ గమనిస్తారా అని అడిగింది. అందుకు నేను కొంచెం మొహ
మాటంగా అవునండీ అన్నాను. అప్పుడు ఆమె అవునా..!!
నేను రోజూ నాలుగు గంటలకు లేచి పిల్లలకు మా అత్తమామ
లకు కావాల్సిన వంటలన్నీ చేసి ఇంటి పని అంతా సర్దుకుని
ఆఫీసుకు బయలుదేరుతాను. ఆఫీస్ అయిపోయాక మళ్లీ ఇంటి
దగ్గర రాత్రి పది గంటలకు వరకు ట్యూషన్ చెప్పి అప్పుడు
మళ్లీ వంట మొదలుపెడతాను. ఈ కార్యక్రమం అంతా అయ్యి
నేను నిద్రపోయేసరికి రాత్రి 12:30 అవుతుంది. మరుసటి రోజు
మళ్లీ నాలుగు గంటలకు మళ్లీ మామూలే. ఈ టైంలో నాకు
రెస్ట్ తీసుకోవడానికి ఎక్కడా వీలు కుదరదు.

Scanned with OKEN Scanner

ఉదయకాల రోజు ట్రైన్ ఎక్కిన వెంటనే తప్పనిసరిగా కొంత సేపు రెస్ట్ తీసుకుంటాము. ఎందుకంటే పని చేయాలంటే నా ఆరోగ్యం నేను కూడా చూసుకోవాలిగా అందుకు. ఇప్పుడు ఇంట్లో ఎవరూ లేరు నేను నా భర్త మాత్రమే ఉన్నాం. కాబట్టి కొంచెం తీరుగా తీరి నెమ్మదిగా వస్తున్నాను, అందుకే ఒక పది రోజులు నాకు ట్రైన్లో నిద్రపోయే పనిలేదు అని చెప్పి మళ్లీ నవ్వేసి పాటలు వినడం మొదలుపెట్టింది. నాకు మాత్రం చాలా సిగ్గుగా అనిపించింది. ఏమిటి ఒక మనిషి రోజుకి ఇన్ని గంటలు పనిచేస్తుందా ? ఇన్ని గంటలు పని చేసి ఒక్క 20 నిమిషాలు రెస్ట్ తీసుకుంటుంటే నేను ఆమె గురించి తప్పుగా మాట్లాడానా ... ఛీ నా మీద నాకే అసహ్యం అనిపించింది. మరుసటి రోజు ఆమె దగ్గరకి వెళ్లి కూర్చుని సారీ అండి ఇన్ని రోజులు మీ గురించి తప్పుగా అనుకున్నాను అని చెప్పాను. అందుకు ఆమె నిజమా ... పోనిలే ఇప్పుడైన విషయం తెలిసింది కదా ఇంకేమిటి మీ విషయాలు అని నాతో మాటలు కలిపింది. కొన్ని రోజుల తర్వాత మళ్లీ ఆమెను అదే స్థితిలో నిద్రపోవటం చూశాను. కానీ ఈ సారి కోపం రాలేదు ఆ కొంతసేపైనా ఆమెను ఎవ్వరూ డిస్టర్బ్ చేయకుండా ఉంటే బాగుండు అనిపించింది నాకు.

Ch. [illegible]
II బి.కాం (C)

# ముసలి ఎద్దు

వెంకయ్య అనే రైతు దగ్గర ఒక ఎద్దు ఉండేది. అది వయస్సులో బలంగా ఉన్నన్నాళ్లుగా పొలం పనులు చేసి బండి లాగి వెంకయ్యకు ఎంతో సాయంగా ఉండేది. క్రమంగా ఆ ఎద్దు ముసలిదై పోయింది. వెంకయ్య ఒక నాడు సంతకు వెళ్ళి బాగా బలిష్ఠంగా ఉండి వయస్సులో ఉన్న మరొక ఎద్దును కొని తెచ్చుకున్నాడు. అప్పటి నుంచి వయస్సులో ఉన్న ఎద్దుకు దండిగా, దిట్టంగా మేత వేసి కుడితి పెట్టి జాగ్రత్తగా మేపుతుండే వాడు. ముసలి ఎద్దుకు మాత్రం కొన్ని ఎండుగడ్డి వేసి ఊరుకునే వాడు.

ఒక రోజు ముసలి ఎద్దు దండుగ అనుకొని వెంకయ్య గుంజకు కట్టి ఉన్న ముసలి ఎద్దును విప్పి నీకు పని చేసే వయసు అయిపోయింది. నక్కి తోడు ఇక నువ్వు నాకు దండుగ నీ దారి నువ్వు చూసుకో నేను నిన్ను మేపలేను అని ముసలి ఎద్దుని తరిమేశాడు. ఏడుస్తూ వెళ్తున్న ఎద్దుకు గోపన్న అనే బాలుడు ఎదురొచ్చాడు. ఏడుస్తున్న ఎద్దును చూచి ఎందుకు ఏడుస్తున్నావు? ఏమైంది? అని అడిగాడు. ముసలి ఎద్దు జరిగిన విషయాన్ని జాలిగా తన గాథను వినిపించింది.

గోపన్న ఒక ఉపాయము ఆలోచించి ముసలి ఎద్దును తీసుకొని వెంకయ్య ఇంటికి వెళ్ళి ఈ ఎద్దు నీదే కదా అని అడిగాడు. వెంకయ్య అవునని సమాధానం చెప్పుతాడు. నువ్వు ఈ ముసలి ఎద్దును నాకు అమ్ముతావా? నీకు వెయ్యి వరహాలు ఇస్తాను అన్నాడు గోపన్న. వెంకన్న ఆ మాటలకు ఆశ్చర్య పోతాడు. అప్పుడు గోపన్న ఈ ముసలి ఎద్దు మహిమ కలిగినది. నీకు

తెలియదా! ముసలి ఎద్దును ఇంటికి ఎదురుగా కట్టేసి రోజు దానికి నమస్కరించి మేత వేసి పొలం పనికి వెళ్తే బోలెడు ధనం వస్తుంది అని చెప్పాడు.

ఆరోజు నుండి వెంకయ్య ముసలి ఎద్దుని కొని నాటి నుండి దానికి ఇష్టంగా దండిగా మేత వేసి, ముందు కట్టేసి పొలం పనికి వెళ్ళేవాడు. ఆ సంవత్సరం వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాయి. మంచి లాభాలు వచ్చాయి. అప్పుడు వెంకయ్య అంతా ముసలి ఎద్దు వల్లే లాభాలు వచ్చాయి అనుకొని ఆరోజు నుండి మరింతగా దానికి కడుపునిండా మేత, కుడితి పెడుతూ బాగా చూసుకోవడం మొదలు పెట్టాడు.

T. శ్రీ నిత్య 29
II బి.కాం CA

# అరుదైన అవకాశం

వారణాసిలో ఉంటున్న కృష్ణమోహన్‌కు పురాతన కాలనాటి పుస్తకం చేతి చిక్కింది. అతడా పుస్తకాన్ని అటూ ఇటూ తిరగేసి ఒక పేజీ దగ్గర ఆగి చదివాడు. గంగ నది ఒడ్డున ఓ ప్రాంతంలో మహిమలున్న రాళ్ళు ఉంటాయి అని. ఇనుపను వెచ్చగా ఉండే ఆ రాళ్లతో ఏ వస్తువుని తాకినా అది బంగారంగా మారిపోతుంది అని ఆ పుస్తకంలో రాసి ఉంటుంది. వెంటనే ఆ పుస్తకంలో రాసిన ప్రదేశానికి వెళ్ళి ఆ పుస్తకంలో ఉన్న రాళ్ల కోసం వెతకడం ప్రారంభించాడు.

కృష్ణమోహన్ ఒక్క రాయి దొరికినా తన జీవితం మారిపోతుంది అని అతను ఆశ పడ్డాడు. నది ఒడ్డునే వారం రోజులు వెతికిన విలువైన రాయిని గుర్తించలేకపోయాడు కృష్ణమోహన్ అయినా వెతుకుతూనే ఉండేవాడు అలా కొన్ని రోజులు గడిచాయి. అయిన ఆ రాయి దొరకలేదు.

అతని జీవితం మార్చేస్తుందన్న ఆ రాయి దొరక పోవటంతో . కృష్ణమోహన ఎంతో దిగులు చెందుతాడు ఆ నది దగ్గర ఉన్న రాళ్లను తాకి చూసి ఆ నదిలోకి విసరటం మొదలు పెట్టాడు అలా కొన్ని రోజులకి వెతికి వెతికి చివరకు రావటంతో అతను అక్కడ ఉన్న ప్రతి రాయిను ఆ లోకి ఆ నది లోకి విసురుతున్నాడు చివరికి అది అతనికి అలవాటు గా మారింది.

కృష్ణ మోహన వెతగ్గా వెతగ్గా ఒక రోజు ఆ మహిమలు ఉన్న రాయిని తాను తాకు ఆ మహిమలు ఉన్న రాయి. వెచ్చగా ఉంటుంది ఈ రాయి కూడా వెచ్చగా ఉంది ఇదే ఆ మహిమలు ఉన్న రాయిని గుర్తించే లోపే కృష్ణ మోహన ఆ రాయిని అలవాటు తో విసిరేసాడు. కృష్ణ మోహన పడిన శ్రమ అంతా వృధా అయిపోయింది.

నీతి: అవకాశాలు అరుదుగా వస్తుంటాయి. వాటిని ఎంత జాగ్రత్తగా గుర్తించి సద్వినియోగం చేసుకోవాలో అన్నీ ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

Ch. సౌమ్య
II బి.కాం CA 

# దేవుడు మనకిచ్చిన రూపం గొప్పది

అనగనగ ఒక ఊరిలో ఒక కాకి ఉండేది. ఆ ఊరి పచ్చని అడవికి దగ్గరగా ఉండేది. ఆ కాకి తన రూపాన్ని చూసుకొని ఎప్పుడూ బాధ పడేది. తన జీవితం వ్యర్థం అని ఏ ఆనందం లేకుండా బ్రతుకుతున్న-ది. తనని ఎవరు లేకర చేయరాని అందరు ఛీ...ఛీ... అంటారని ఎవరూ ఇష్టపడరాని చాలా బాధ పడేది. కాకి తన ఆహారం కోసం అడవికి వెళ్తుంది. కాకి. ఆ అడవిలో ఒక మహర్షి చెట్టు క్రింద ధ్యానంలో కూర్చొని ఉంటాడు. ఆ వృక్షాన్ని కాకి చూసి తన దగ్గరకు వెళ్ళి తన ధ్యానానికి భంగం కలిగిస్తుంది. ఆ మహర్షికి కోపం వచ్చి, వారి జంతువుగా మారుస్తారు. నా ధ్యానాన్ని భంగం చేయకుండా నా కోసం ఎక్కడివకాక-మందే వెళ్ళిపో అంటాడు. అప్పుడు ఆ మహర్షితో కాకి ఇలా అంటుంది. నన్ను క్షమించండి మహర్షిగారు మీ ధ్యానాన్ని భంగం చేసాను. నేను కాకిని కదా! అందుకే ఈ మనుషులు ఛీ...ఛీ... అంటారు. నన్ను ఎవరూ ఇష్టపడరు. దేవుడు నాకెందుకు ఈ రూపాన్ని ఇచ్చాడు. ఈ విషయంలో నాకు చాలా బాధగా ఉంది. అని కన్నీళ్ళు పెట్టుకుంటుంది. అప్పుడు ఆ మహర్షి తన జీవితం పై రూపం ఎంత గొప్పదో తెలియజేయడానికి ఇలా చెప్తాడు. అప్పుడు మహర్షి కాకితో నువ్వు ఎలా మరాలి అనుకుంటున్నావు అని అడుగుతాడు. వెంటనే కాకి మనుషులు అంటారు. కదా! "కాకిలా కలకాలం బ్రతికేకంటే హంసలా ఒకు నెలలు బ్రతికిన చాలు" అని. అందుకే నేను హంసలా మారాలాను అంటుంది. కాకి. సరే! మారుస్తాను వెళ్ళి హంసను అడుగు తన జీవితం ఎలా ఉంటుందో అని. సరే అని హంస దగ్గరకు కాకి వెళ్ళి హంస, హంస నీ జీవితం ఎలా ఉంది. అని అడుగుతుంది. అందుకు హంస ఏలా ఉంది, ఇలా ఉంది! అంటుంది. ఏమైంది నీ జీవితం చక్కగా ఉంటుంది కదా! ఎప్పుడూ చూసిన ఇదే బ్రతుకు నీలా మారలేను. ఎక్కడైనా ప్రదేశాలకు

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

వెళ్లి అడిగి చూడాలను. ఈ బాధలోనే నా జీవితం అంతం అవుతుంది.
చకచకా నీలా పుట్టిన బానిసని అని అంటుంది. అక్కడ నుండి చిలక
దగ్గరకు వెళ్తుంది. చిలకని అడుగుతుంది. నా జీవితం ఎలా ఉంది.
నేను ఎలా ఉన్నాను ఏ వేటగాడు చూసి చంపుతాడో. నా రూపం బాగుంది
కాని నా జీవితం బాగోలేదు. అని కాకికి బాధగా చెప్తుంది. తరువాత
ఒక కొంగ దగ్గరకు వెళ్తుంది. కొంగతో నా జీవితం ఎలా ఉంది. అని
అడుగుతుంది. అందుకు కొంగ ఎలా ఉంది కాకి ఎప్పుడు ప్రాణ భయం
నా గూటి దగ్గర నుండి వెళ్లి తిరిగి వచ్చేవరకు ప్రాణ భయం. ఏ
వేటగాడు చూసిన తన తుపాకితో ఒకసారి కొట్టి చంపేస్తాడు. ఆ రోజు
తనకు ఆహారంగా మారిపోతను. నీలా పుట్టిన బానిసని. చకచకా
ఎవరు పట్టించుకోరు. ఆనందంగా ఎగురుతూ చకచకా ఆహారం తింటూ
ఏ భయం లేకుండా బ్రతికేదాన్ని. అంది. మళ్లీ మహర్షి దగ్గరకు
వెళ్తుంది. కాకి. మహర్షి, అడుగుతాడు చెప్పు ఎలా మారాలో
అని అందుకు కాకి నన్ను క్షమించండి. మహర్షిగారు నా జీవితం
నా రూపం ఎంత గొప్పదో అర్థమయింది. ఇక సంతోషంగా బ్రతుకు
తాను చాలా ధన్యవాదాలు నా జీవిత పరమార్థం తెలిసేలా
చేసినందుకు అని చెప్పి అక్కడ నుండి చాలా సంతోషంగా ఎగిరి
వెళ్ళిపోతుంది.

నీతి :- కాకికి తన జీవితం విలువ మహర్షి తెలియ చేసి
నట్లుగా మన జీవితం విలువ కూడా ఒక రోజు దేవుడు తెలియ
చేస్తాడు. కాకిలా నిరుత్సాహ పడకుండా జీవిత అర్థం తెలుసుకొని
ఆనందంగా బ్రతికితే నీ అన్నదమ్ములు నిన్ను చూసి చాలా గర్వ
పడతారు.